క్లుప్తంగా

27న 'బార్' ఎన్నికలు



నామినేషన్లు స్వీకరిస్తున్న ఎన్నికల అధికారి

మధిర: ఈనెల 27న మధిర బార్ అసోసియేషన్‌కు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి తేల్లూరి వెంకట్రావు తెలిపారు. ఈ మేరకు మధిర బార్ అసోసియేషన్ హాల్‌లో గురువారం నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. నామినేషన్ల దాఖలు అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి బోజడ్ల పుల్లారావు, పల్లపోతుల కృష్ణారావు మధ్య పోటీ కొనసాగుతుందన్నారు. మిగిలిన 4 స్థానాలకు ప్రధాన కార్యదర్శిగా జింకల రమేష్, ఉపాధ్యక్షులుగా గంధం శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిగా భైరవబొట్ల రమణారావు, కోశాధికారిగా కాకాణి విజయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎంపికైనట్లు తెలిపారు. అధ్యక్ష పదవికి ఈనెల 27న ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 వరకు ఎన్నిక జరుగుతుందని, అనంతరం ఫలితాలు ప్రకటిస్తామన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



శుభాకాంక్షలు తెలుపుతున్న సమితి సభ్యులు

కొణిజర్ల: బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన నెల్లూరి కోటేశ్వరరావును అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి మండల కమిటీ సభ్యులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల వాసికి అధ్యక్ష పదవికి ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని సతీష్, తాటిపల్లి పిచ్చయ్య, మేడా నరసింహారావు, తాటిపల్లి సుధీర్ పాల్గొన్నారు.

రైతు సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జక్కుల



బోనకల్: రైతుసంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మండలంలోని గోవిందాపురం గ్రామానికి చెందిన జక్కుల రామారావు గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతు సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేసేది ఒక్క ఏఐకేఎస్ మాత్రమే అన్నారు. రామారావు ఎంపికపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న చిరంజీవి

చింతకాని: మండల పరిధిలోని నాగులవంచ బస్‌షెల్టర్‌లో పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి చిరంజీవి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం అంబటి శాంతయ్య, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న తహసీల్దార్ పున్నం చందర్

బోనకల్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ పున్నం చందర్ గురువారం ప్రారంభించారు. రెవెన్యూ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

చింతకాని: మండలంలోని చిన్నమండవలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ నాయకులు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులు రూ.9 లక్షలతో రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, సీపీఐ నాయకులు మడుపల్లి భాస్కర్, కొప్పుల గోవిందరావు, సట్టు వెంకటేశ్వర్లు, తుపాకుల సైదులు, గుండ్ల వెంకటేశ్వర్లు, మద్దెల అంజయ్య పాల్గొన్నారు.

క్షయపై అవగాహన

ముదిగొండ: మండలపరిధిలోని న్యూ లక్ష్మీపురం కేజీబీవీ విద్యార్థినులకు ముదిగొండ పీహెచ్‌సీ వైద్యసిబ్బంది క్షయ వ్యాధిపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీహెచ్‌ఓ మధుసూదన్‌రావు, పీహెచ్ఎన్ రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా చింతకాని

మండలం మీదుగా రెండు జాతీయ రహదారుల నిర్మాణం

- పందిళ్లపల్లి రైల్వేస్టేషన్‌కు రేక్ పాయింట్
- కార్మికులకు ఉపాధి అవకాశాలు



బస్వాపురం వద్ద నిర్మిస్తున్న దేవరపల్లి-సూర్యాపేట జాతీయ రహదారి

చింతకాని: ఖమ్మం నగరానికి కూత వేటు దూరంలో ఉన్న చింతకాని మండలం ఒకప్పుడు ఏజెన్సీ ప్రాంతాన్ని తలపించే విధంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది. ఒకప్పుడు అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడి ఉన్న మండలం ప్రస్తుతం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది. రైల్వే మూడో లైన్ ఏర్పాటుతో పాటు మండలం మీదుగా దేవరపల్లి-సూర్యాపేట, నాగపూర్-అమరావతి వంటి రెండు జాతీయ రహదారుల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మండలంలో దేవరపల్లి-సూర్యాపేట జాతీయ రహదారి కొదుమూరు, రాఘవాపురం, బస్వాపురం, రామకృష్ణాపురం గ్రామాల మీదుగా, నాగపూర్-అమరావతి జాతీయ రహదారి వందనం, కొదుమూరు, కోమట్లగూడెం, నాగిలిగొండ, ప్రొద్దుటూరు గ్రామాల మీదుగా వెళ్తుంది. రైల్వే మూడో లైను నిర్మాణ పనులు ముగింపు దశలో ఉండగా జాతీయ రహదారుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రైల్వే మూడో లైను ఏర్పాటు, మండలం చుట్టూ రెండు జాతీయ రహదారుల నిర్మాణంతో చింతకాని మండలం భవిష్యత్‌లో జంక్షన్ కానుంది. మండలంలో ఇప్పటికే వ్యవసాయ భూములకు అమాంతం డిమాండ్ పెరిగింది. అంతేకాకుండా ఖమ్మం నుంచి బోనకల్, మధిర మీదుగా ఎర్రుపాలెం వరకు డబుల్ లైన్ల రహదారిగా విస్తరించేందుకు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేస్తున్నారు. ఇది జరిగితే చింతకాని మండలం భవిష్యత్‌లో పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

రేక్ పాయింట్‌తో ఉపాధి..

మండలంలోని పందిళ్లపల్లి రైల్వే స్టేషన్ రేక్ పాయింట్‌కు ఇంటిగ్రేటెడ్ ఎరువుల నిర్వహణ వ్యవస్థ (ఐఎఫ్ఎంఎస్) వ్యాగన్ల ద్వారా ఎరువుల సరఫరాకు ఆయా కంపెనీలకు అనుమతులను ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయగా తాజాగా కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖ పందిళ్లపల్లి రైల్వేస్టేషన్ రేక్ పాయింట్‌కు కోడ్ కేటాయించింది.



రేక్‌పాయింట్ కేటాయించిన పందిళ్లపల్లి రైల్వేస్టేషన్

గతంలో ఖమ్మం రైల్వేస్టేషన్ కేంద్రంగా కొనసాగిన రేక్ పాయింట్ కాజీపేట-విజయవాడ మధ్య రైల్వే మూడో లైన్ ఏర్పాటు పనులతో అక్కడ తొలగించి పందిళ్లపల్లి రైల్వేస్టేషన్‌కు మార్చారు. దీంతో పందిళ్లపల్లి రైల్వేస్టేషన్‌లోని రేక్ పాయింట్‌లో వ్యాగన్ల ద్వారా ఎరువుల దిగుమతితో పాటుగా ఎఫ్‌సీఐ తరఫున బియ్యం, గోధుమలు, మొక్కజొన్నల ఎగుమతి, దిగుమతికి కూడా అవకాశం లభించింది. ఈ మేరకు రేక్ పాయింట్‌కు లైన్ క్లియర్ కావటంతో మండలంలోని కార్మికులకు రేక్ పాయింట్‌లో ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

కార్మికులకు ఉపాధి..



రైల్వేవ్యాగన్ రేక్ పాయింట్‌ను ఖమ్మం నుంచి పందిళ్లపల్లి రైల్వేస్టేషన్‌కు మార్చటం శుభ పరిణామం. రేక్ పాయింట్‌లో ఎరువులతో పాటు బియ్యం వంటి ఇతరత్రా వస్తువుల ఎగుమతి, దిగుమతి జరుగుతుంది. దీనితో ఈ ప్రాంత కార్మికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పందిళ్లపల్లి రైల్వేస్టేషన్‌కు రేక్‌పాయింట్ రావటం ఈ ప్రాంత అభివృద్ధి ఎంతో దోహద పడుతుంది.

– తిరుపతి గోవిందరావు, పందిళ్లపల్లి గూడ్స్ షెడ్ హమాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు.

వేగంగా అభివృద్ధి..



దేవరపల్లి-సూర్యాపేట, నాగపూర్-అమరావతి జాతీయ రహదారి నిర్మాణాలతో పాటు, రైల్వే మూడవ లైన్ ఏర్పాటుతో మండలం వేగంగా అభివృద్ధి చెందుతుంది. అంతేకాకుండా ఖమ్మం నుంచి చింతకాని, బోనకల్, మధిర మీదుగా ఎర్రుపాలెం వరకు డబుల్ లైన్ల రహదారి విస్తరణ పనులకు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేస్తుండటంతో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా సాగుతుంది.

– కంచం కోటేశ్వరరావు, మత్కేపల్లి

నేటి నుంచి 'పది' పరీక్షలు

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



మధిర: నంబర్లను పరిశీలిస్తున్న ఎంఈఓ

➡ మధిర: పదో తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం మొదలుకానున్నాయి. ఈ మేరకు మండలంలో ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంఈఓ ప్రభాకర్ తెలిపారు. మధిరలోని నాలుగు, సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. అన్ని కేంద్రాల్లో కేంద్రాల్లో విద్యుత్, ఫర్నిచర్, తాగునీటి వసతితో పాటు వైద్య సౌకర్యాలు కల్పించామని, విద్యార్థులు సకాలంలో చేరుకోవాలని సూచించారు.

➡ వైరా: మండలంలో పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా మొత్తం 708 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు.

➡ సత్తుపల్లిటౌన్: మండలంలో ఆరు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1,035 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

➡ కొణిజర్ల: మండలంలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాలలో 726 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని ఎంఈఓ డి.అబ్రహం తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

➡ కల్లూరు: పదో తరగతి పరీక్షలకు మండలంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. నాలుగు కేంద్రాల్లో మొత్తం 651 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు తెలిపారు. ఎంఈఓ పత్తిపాటి నివేదిత కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

➡ ముదిగొండ: మండలంలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 450 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు ఎంఈఓ రమణయ్య తెలిపారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ సునీత పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో వసతులను పరిశీలించారు.

➡ తల్లాడ: మండలంలో మొత్తం 269 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ మేరకు రెండు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్ తెలిపారు.

➡ చింతకాని: పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా మండలంలో ఏర్పాటుచేసినట్లు ఎంఈఓ వీరపనేని శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని ఉన్నత పాఠశాలలు, పాటు కేజీబీవీ, మూడు ప్రైవేట్ పాఠశాలల్లోని కేంద్రాల్లో 490 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

➡ పెనుబల్లి: పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో సత్తెనపల్లి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని మూడు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ల అధికారులతో సమావేశమయ్యారు. మొత్తం 739 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా హెచ్‌ఎంలు చొరవ తీసుకోవాలన్నారు.

➡ ఎర్రుపాలెం: మండలంలో మూడు పరీక్షా కేంద్రాల్లో 465 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్టు ఎంఈఓ బి.మురళీమోహన్‌రావు తెలిపారు. నిర్దేశించిన సమయంలో పరీక్షాకేంద్రాలకు విద్యార్థులు హాజరుకావాలని, కేంద్రాల్లో సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. ఈ సందర్భంగా ఇన్విజిలేటర్లకు పలు సూచనలు చేశారు.



వైరా: బోర్డుపై నంబర్లు వేస్తున్న ఉపాధ్యాయులు



సత్తుపల్లిటౌన్: పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు

బ్యాంక్ సిబ్బంది సమ్మెకు మద్దతు



మాట్లాడుతున్న వెంకన్న

వైరా: దేశవ్యాప్తంగా బ్యాంకుల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఐదు రోజుల పనిదినాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24, 25 తేదీల్లో బ్యాంకు సిబ్బంది చేపట్టిన సమ్మెకు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకన్న, రామయ్య తెలిపారు. ఈ మేరకు గురువారం వైరాలోని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ విక్రమ్ భవన్‌లో నిర్వహించిన టీయూసీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు కె.శ్రీనివాస్, అశోక్, బాబు, షేక్ లాల్‌మియా, శరత్, పుల్లయ్య, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

పిచ్చుకల దినోత్సవం

వేంసూరు: అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవాన్ని మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు రాంబాబు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పిచ్చుకలు అంతరించిపోతే కీటకాలు విపరీతంగా పెరిగి పంటలు చేతికి రాకుండా పోతాయన్నారు. కాలుష్యం, రేడియేషన్‌తో పిచ్చుకలు సంఖ్య తగ్గుతుందని, పిచ్చికలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సీహెచ్ సుధాకర్‌రెడ్డి, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

తల్లాడ: మండలంలోని పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎంపీడీఓ సురేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇప్పించాలని, ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల అధ్యక్షులు ఇమ్మడి రామకృష్ణ, బొగ్గుల కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లాజరు, వెంకటేశ్వర్లు, కృష్ణ, దాసు, రవి, నారాయణ, వీరాంజనేయులు, బుజ్జి, ఆరోను, రాంబాబు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగం విస్మరణ

వైరా: విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించి బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించిందని, జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లాకు యూనివర్సిటీ తేలేకపోయారని పీడీఎస్‌యూ నాయకులు అన్నారు. బడ్జెట్‌ను నిరసిస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం వైరాలో జిల్లా మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి, తుమ్మల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడ్జెట్‌లో కేవలం 7 శాతం మాత్రమే విద్యకు కేటాయించడం విద్యారంగంపై ప్రభుత్వానికున్న శ్రద్ధకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, మల్సూరు స్పందన, అఖిల, నందిని, శైలజ తదితరులు పాల్గొన్నారు

రక్తదాన శిబిరం

కొణిజర్ల: మండల పరిధిలోని తనికెళ్ల సమీపంలో గల విజయ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి చిన్నయ్య ప్రారంభించగా వైద్యులు ఎల్.సందీప్, జ్యోత్స్న సమక్షంలో విద్యార్థులు రక్తదానం చేశారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్, వైస్ చైర్మన్ విజయలక్ష్మి అభినందించారు. వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ఆయేషా తరుణమ్, ఏఓ ఫరీద్‌బాబా, డీన్ డాక్టర్ శ్రీనివాస్, హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



సత్తుపల్లిరూరల్: సామగ్రి అందజేస్తున్న నాయకులు



తల్లాడలో..

తల్లాడ: మండలంలోని పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులు మాట్లాడుతూ.. రీజియన్ చైర్మన్ ఉంద్రూ వరలక్ష్మి సామగ్రి అందజేసినట్లు తెలిపారు. డీసీ వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, క్లబ్ సభ్యులు తోట శ్రీనువాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, ఇతర పరీక్షా సామగ్రిని కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు రూ.10,116లు నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, దూదిపాల రాంబాబు, హెచ్‌ఎంలు యాకోబు, జయరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాబా ఆలయాల్లో పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లోని శ్రీ సాయి బాబా ఆలయాల్లో బాబా వారికి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పంచామృతాలతో అభిషేకాలు, కర్పూర హారతులిచ్చారు. మండలకేంద్రంలోని సాయిబాబా నిలయంలో రామన్నపాలెం గ్రామానికి చెందిన తల్లపురెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నాగేంద్రమ్మ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు.

కంటి పరీక్షలు



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న వైద్యులు

తల్లాడ: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కె ఆధ్వర్యంలో గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఐ.రత్న మనోహర్, ఆర్‌బీఎస్‌కె వైద్యులు డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు పంపిణీ చేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య పాల్గొన్నారు.

పాస్టర్ల కమిటీ ఎన్నిక

మధిర: మండలంలోని జిలుగుమడు గ్రామంలోని అల్లెలూయ ప్రార్థన మందిరంలో గురువారం మధిర మండల పాస్టర్స్ ఐక్య ఫెలోషిప్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా డాక్టర్ కరుణ జోసెఫ్ జైకుమార్, ప్రధాన కార్యదర్శిగా జాన్‌వెస్లీ ఉపాధ్యక్షుడిగా ఎం.నతానీయులు, కోశాధికారిగా రూబిన్ సుధాకర్ ఎన్నుకున్నారు. దయాకర్, జీవరత్నం, మోజేష్ కుమార్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

చింతకాని: మండలంలోని బస్వాపురంలో ఇద్దరికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకుడు కన్నెబోయిన గోపి గురువారం అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన చెక్కులను జక్కుల అప్పారావు, కన్నెబోయిన పుల్లయ్యకు అందించగా నాయకులు సయ్యద్ షాజహాన్, కుక్కల వెంకటేశ్వర్లు, మార్గం నాగరాజు, కన్నెబోయిన పాండురంగారావు, సయ్యద్ ఉస్మాన్, కరీం, దొంతగాని తిరుమలరావు, నాగేశ్వరరావు, పోల్నీడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

మహిళా సంఘాలతో మక్కల కొనుగోళ్లు



మక్కలను పరిశీలిస్తున్న ఏపీఎం సురేందర్‌బాబు

బోనకల్: మండలంలో అన్ని గ్రామాలలో మహిళా సంఘాలతో మక్కలు కొనుగోళ్ల ప్రారంభించనున్నట్లు ఐకేపీ ఏపీఎం కె.సురేందర్‌బాబు అన్నారు. ఈ మేరకు మండలంలోని ముష్టికుంట్లలో గురువారం కల్లాలోని మక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డబ్ల్యూఎఫ్‌పీసీ ఆధ్వర్యంలో కొనుగోళ్లు చేయనున్నామని, రైతులకు నష్టం జరగకుండా దళారీ వ్యవస్థను అరికట్టేలా కొనుగోలు చేస్తామన్నారు. డబ్ల్యూఎఫ్‌పీసీ సీఈఓ సాయిగణేష్, రైతులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కారేపల్లి: అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించటం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ నాయకులు మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, అడ్డగోడ ఐలయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి టోనీవీరప్రతాప్, సురేందర్ మనియార్, హనీఫ్, రాములు, శ్రీనివాసరావు, తాజుద్దీన్, ఉపేందర్, బోళ్ల రమేష్, హర్షనాయక్, సత్యనారాయణ, గోపాల్‌నాయక్, బొర్ర స్వామి, రామారావు ఉన్నారు.

ఆరు గ్యారంటీల అమలుకు పోరు..

ఎర్రుపాలెం: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజలు పోరుకు సిద్ధ కావాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కమిటీ కార్యదర్శి మందడపు ప్రభాకర్‌రావు కోరారు. గురువారం మండలంలోని భీమవరం గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న తహసీల్ ఎదుట నిర్వహించనున్న ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం పోరాట కార్యాచరణ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి సురేష్, నల్లమోతు హనుమంతరావు, షేక్ లాలా, దూదిగం బసవయ్య, సగ్గుర్తి సంజీవరావు, మేడగాని తిరుపతిరావు, గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, కూడెలి నాగేశ్వరరావు, కిషోర్, గోధుమ వెంకటేశ్వరరావు, గొల్లపూడి నారాయణ, యరమల వెంకట నారాయణరెడ్డి, దివ్వెల వీరాంజనేయులు నాయకులు తదితరులు పాలొన్నారు.

బైబై.. నేస్తమా..

ముగిసిన ఇంటర్ పరీక్షలు



కారేపల్లి: పరీక్షాకేంద్రం నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

సత్తుపల్లిటౌన్: 'కలిసి చదువుకున్నాం.. అప్పుడే రెండేళ్లు ముగిశాయి.. బైబై.. నేస్తమా..' అంటూ హాస్టళ్లలోని ఇంటర్ విద్యార్థులు స్నేహితులకు వీడ్కోలు చెప్పుకున్నారు. గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ముగియటంతో హాస్టళ్లలోని విద్యార్థులు ఇంటిబాట పట్టారు. స్నేహితులు, అధ్యాపకులతో సెల్ఫీలు దిగుతూ... శ్లామ్‌బుక్స్ రాస్తూ సందడి చేశారు.

కారేపల్లి: కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కళాశాల పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఒకేషనల్ సబ్జెక్టులకు సంబంధించి బ్రిడ్జి కోర్సు పరీక్షలు ఈనెల 21, 22వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు సీఎస్‌లు వనితా, ప్రేమ్‌కుమార్ తెలిపారు.



సత్తుపల్లిటౌన్: అధ్యాపకులతో విద్యార్థుల సెల్ఫీ